పగిలిపోయిన దివ్వె

శారదా అశోకవర్ధన్

చల్లనిసాయంసంధ్య. పిల్లగాలుల్లో తేలితున్నాయి తెల్లని మబ్బులు. పోతూ పోతూ చల్లని నీటితుంపరలు జల్లుతున్నాయి. కలకలారావంతో పక్షులు గుంపులు గుంపులుగా ఎగిరిపోతున్నాయి, గూళ్ళు చేరుకోవడానికి తొందర పడుతున్నట్టుగా. ఈ చల్లనిగాలి, చక్కని దృశ్యం, ఏదీ గంగ దృష్టికి తగల లేదు. ఆమె మనసు ఆరాటంతో, అసహనంతో, అసహ్యంతో ఉడికిపోతోంది.

చేతిలోని ఉత్తరం ఆమెని చూసి వెక్కిరిస్తున్నట్టు గాలికి రెపరెపలాడుతోంది.

గంగ మ్యూజిక్ కాలేజీలో టీచరు. కోల మొహం, సోగకళ్ళు, సొట్టలుపడే బుగ్గలు, అందమైన పలువరస, ఎవరినైనా చిటికెలో ఆకర్షించే రూపం ఆమెది. ఎప్పుడూ నవ్వుతూ, అందర్నీ నవ్వించే గంగకళ్ళు పాతాళగంగలా ప్రవహించాయి, ఆ రోజు. మళ్ళీ మళ్ళీ చదివింది ఉత్తరాన్ని. "అడిగిన వెంటనే విడాకులకి సమ్మతిస్తూ కాగితాలు పంపుతావనుకోలేదు. నీకెం? ఇదివరకెందరయ్యారో? ఇకముందు ఎందరో? సరే! కోర్టువారి సమ్మతికూడా త్వరలోనే రావచ్చు. దాంతో నీకు నాకూ ల్రాపకారం కూడా తలాఖ్... తలాఖ్... తలాఖ్... అంటే తెలుసుగా... ముస్లింలు, మూడుసార్లు 'తలాఖ్' అంటే చాలుట వేరే కోర్టుకెళ్ళి విడాకులు పుచ్చుకో అక్కర్లేదుట. ఎంతహాయి! కోర్టుఖర్చు వుండదు. గుడ్...బై..." ఉత్తరాన్ని మడిచి కవరులో పెట్టేసింది.

గదిలో దీపం వెలిగింది. ఉలిక్కిపడింది గంగ. "ఏం మరదలా! మళ్ళీ ఉత్తరమేమైనా వచ్చిందా? పరధ్యానంగా వున్నావు?" అంది నవ్వుతూ ఒదిన సుజాత, దిగాలుగా కూర్చున్న గంగకేసి చూసి.

"ఊఁ..."

"ఇంకా ఏమంటాడు?" కోపంగా అంది ఆమె. ఆమెకి అతనంటే మొదటునుంచీ మంటట. ఎందుకనో అతణ్ణి చూసిన క్షణంలోనే అంది "గంగా, ఇతనుట్టి నంగనాచిలా ఉన్నాడే. ఎలా వేగుతావో ఏమోనని!"

"పో వొదినా! నువ్వు మరీను. మొహంలో రాసుందేమిటి? చదివినట్టు చెప్పేస్తున్నావ్,'' చిరుకోపంతో అంది గంగ.

"ఏమో! అతన్ని చూస్తే అలా అనిపించింది నాకు. ఏమీ అనుకోకు" క్షమాపణ చెప్పకుంది.

గంగ, వొదిన సుజాత, సరదాగా మాట్లాడుతుంది. ఏదైనా ఉంటే ఉన్నదున్నట్టు మొహాన చెప్పేస్తుంది. అనవసరంగా ఎవ్వర్నీ నొప్పించదు. అటువంటిది రామచంద్రను తొలిసారిగా పరిచయం చేసినప్పుడే ఇలా అంది గంగతో.

గంగ గలగలా నవ్వేసి ఊరుకుంది ఆ రోజున.

"ఏదీ ఉత్తరం ఇలా ఇవ్వు నేనే చదువుతాను" అంటూ కవరు చేతిలోంచి అందుకుని చదవడం మొదలు పెట్టింది.

"హూఁ... ఈ మగవాళ్ళకి ఎంత అహంకారం? ఓటమిలో కూడా వారిదే పైచెయ్యి అని చంకలు కొట్టుకుంటారు. ఆడదంటే ఆటబొమ్మ లనుకునేవాళ్ళు ఈ రోజుల్లోనూ ఉన్నారంటే ఆశ్చర్యం అనిపిస్తుంది" సుజాత మొహం కోపంతో ఎర్రబడింది "తలాఖ్... తలాఖ్... అని మూడుసార్లంటే చాలుట. మూడు ముళ్ళ బంధం మూడు నిముషాల్లో తెగిపోతుందిట. కలియని మనస్సులకీ, కలతల బ్రతుకులకి, మూడుసార్లెందుకు? ఒకసారంటే పోలా? వివాహ బంధం ఎన్ని జన్మల సంబంధమో, హృదయంలేని బండరాయికేం తెలుస్తుంది? పోనీలే... పీడ విరగడై పోయింది. ఈనాటినుండి, నీ యిష్టం వచ్చినట్టు నువ్వుండొచ్చు. నిన్నుగా ఆరాధించే వాడికే నువ్వు అంకితం కావాలి కానీ ఇటువంటి కసాయివాడికి కాదు" ఆవేశంతో ఊగిపోతోంది సుజాత.

"సుజీ" అంటూ అన్నయ్యకేక వినపడక పోతే, సుజాత వాక్ప్రవాహం ఆగి ఉండేది కాదు.

"వొస్తున్నా" అంటూ, సుజాత వెళ్ళిపోగానే, మళ్ళీ గతంలోకి జారిపోయింది గంగ.

* * *

ఆరోజున రవీంద్ర భారతిలో 'తెలుగు గాయనీ గాయకుల సమితి' వారు సమర్పించిన, లలిత సంగీత కార్యక్రమంలో, రెండు పాటలు పాడింది తను. ఎంతో శ్రద్ధగా విన్నారు అందరూ. 'సుశీల'లా పాడింది అన్నారు కొందరు. "భానుమతిలా చక్కగా ఆలాపన చెయ్యగలదు" అన్నారు కొందరు. "ఏది ఏమైతేనేం? చక్కని కంఠం, సాహిత్యాన్ని

అర్థం చేసుకుని శ్రావ్యంగా పాడుతుంది'' అన్నారు మరికొందరు. రామచంద్ర అనే అబ్బాయి కూడా పాడాడు. అతను తెలుగు గాయనీ గాయకుల సమితి మెంబరే. కార్యక్రమం అయిపోయాక, అందరి అభినందనలు అందుకుని సెలవు పుచ్చుకుంది తను. కానీ, రామచంద్ర మాత్రం జిడ్డులా పట్టుకున్నాడు. ఇంటిదాకా వొచ్చాడు. ''మీ గానం గంధర్వగానాన్ని మరిపిస్తుంది. కోకిలకే ఆశ్చర్యం కలుగుతుంది. మీ కంఠంలోని మాధుర్యానికి'' అంటూ ఏవేవో పొగడ్తలతో ముంచేశాడు. ఇంటిదాకా వచ్చాడు కదా అని సభ్యతకోసం లోపలికి రమ్మంది తను. వదినకి పరిచయం చేసింది.

కాసేపు కూర్చుని మళ్లా వస్తానంటూ వెళ్లిపోయాడు. వదిన కూడా ఏదో పన్లో వుండటంవల్ల సరిగా చూళ్లేదతన్ని.

ఆ తరువాత, ప్రతీరోజూ, కాలేజీకెళ్లే తోవలో కనిపించేవాడు. కాలేజీ దాకా కబుర్లు చెబుతూ నడిచేవాడు. ఇలా కొద్దిరోజులు జరిగేసరికి, తనకి తెలీకుండానే, కాలేజీకి వెళ్లేటప్పుడు అతనికోసం వెతికేది తను. ఏ రోజైనా అతను కనిపించకపోతే, ఏదో లోటుగా అనిపించేది ఆ రోజంతా. ఆ తరువాత ఇద్దరూ కలిసి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలిసి 'డ్యూయెట్లు' పాడారు. అలా పాడుతూవుంటే, ఏదో అనుభూతి ... కమ్మని పులకరింత ... మనస్సు తేలిపోయేది. ఆ తన్మయత్వం, మైకంలా కమ్ముకుపోయేది. అతను అందగాడు కాదు. ఐశ్వర్యవంతుడూ కాదు కానీ, హృదయాలను స్పందించగలడు. గళం అతని సొత్తు. గానం అతని భాగ్యం. ఒకరోజున ఎక్కడో ప్రోగ్రాంకి వెళ్లి, తిరిగొస్తున్నారు. ఇద్దరూ మౌనంగానే నడుస్తున్నారు. ఉన్నట్టుండి అతను ''గంగా మన రాగాలకి, అనురాగం తోడైతే ఎలా వుంటుందంటావ్?'' అన్నాడు ''అంటే?'' అంది తను అయోమయంగా ''సంగీతానికి పెళ్లి. మన సంగీతానికి, అనురాగాన్ని జోడించి, తాడుతో మూడు ముళ్లు వేసి గట్టిగా బంధించేస్తే?'' పకపకనవ్వింది తను ''ఎందుకలా నవ్వుతావ్?'' అమాయకంగా అడిగాడు.

''పెళ్లి మన సంగీతానికేకానీ, మనకి కాదన్నమాట'' నవ్వుతూనే సమాధానం చెప్పింది. అతనూ నవ్వేశాడు. ఆనాటి మంచి వీరి దృష్టి పెళ్లివైపు మళ్లింది. అమాటే చెప్పింది.

''చూడు గంగా. అమ్మా నాన్నా లేక లేకపోయినా ఆ లోటు తెలీకుండా పెంచాను నిన్ను. నిన్ను ఆడబిడ్డగా కాక, నా కన్న బిడ్డగా చూసుకున్నానమ్మా. బిడ్డలు లేని లోపం నీవల్ల తీరింది నాకు. నీ కోరిక చెప్పుడూ, ఏదీ కాదనలేదు నేను. కానీ, ఈ విషయంలో, నీకు మంచి సంబంధం చూసి పెళ్లి చెయ్యాలని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు మీ అన్నయ్య.

''మనసులు కలిసిన కోరుకున్న మనువు కన్నా మంచి సంబంధం వేరే ఏముంది ఒదినా. రామచంద్ర బీదవాడే కావొచ్చు; అందగాడు కాకపోవచ్చు. కానీ ప్రేమించే హృదయం వుంది. నేనంటే ఆరాధన వుంది. అన్నింటినీ మించి, నా పాటంటే చెవి కోసుకుంటాడు. పైగా అతనూ గాయకుడే. సంగీతమే మా ఆస్తి: కళారాధన, నాపై ప్రేమ, ఇంతకన్నా నే కోరుకునేది ఏదీ లేదొదినా. ఎలాగైనా అన్నయ్యని మా పెళ్లికొప్పించు'' విశ్వాసంగా, స్పష్టంగా చెబుతూన్న గంగ మాటలు, సుజాతని తృప్తిపరచాయి. ''సరేనమ్మా. తప్పకుండా ఒప్పిస్తాను. కానీ, ఒక్కసారి, అతన్ని నాకు పరిచయంచెయ్యి. ఆ రోజు సరిగ్గా చూడలేదు'' అంది.

''అలాగే వొదినా. సాయంకాలం 'టీ'కి పిలుస్తాను'' అంది సంతోషం కళ్లల్లో మెరిసిపోతూవుంటే, ఉత్సాహంగా గంగ.

* * *

ఒకప్లేటులో బిస్కట్లు, మరోప్లేట్లో మిక్చరూ పెట్టి కాఫీకప్పులతో ఒచ్చింది సుజాత. రామచంద్రని పరిచయం చేసింది గంగ. కాఫీకప్పు అతనిచేతికిచ్చి, ఎదురుగుండా వున్న కుర్చీలో కూర్చుంది సుజాత.

సాధారణంగా సుజాత కొత్తపాత అనే భేదంలేకుండా గలగలా మాట్లాడేస్తుంది. అటువంటిది రామచంద్రతోమాట్లాడాలంటే సంభాషణే సాగడంలేదు. ఏదడిగినా ముక్తసరిగా సమాధానం చెప్పి, దిక్కులు చూసే అతనితో, మాట్లాడాలనిపించలేదు సుజాతకి. ఏదో పనున్నట్టు లోపలికి వెళ్లిపోయింది. కాసేపు కూర్చుని వెళ్లిపోయాడు రామచంద్ర. వొదిన అభిప్రాయం కోసం ఆమె దగ్గిరికి వెళ్లినతను ఆమె అన్నమాటలకి కోపం తెచ్చుకుందికూడా ''ఉత్త వెంగళాయిలా వున్నాడే, ఎలా వేగుతావో ఏమో! మనసువిప్పి మాట్లాడే రకంకాదు. సరేలే. ఇంతకీ చేసుకునేది నువ్వు. నీకు ఇష్టమయితే నాఅభ్యంతరం ఏముంది? మీ అన్నయ్యతో చెబుతాను''అంది ఆమె చివరి మాటలునచ్చాయి తనకి అందుకే కోపాన్నంతా దిగమింగి చిరునవ్వు నవ్వేసింది.

* * *

సగోత్రం అని, శాఖాభేదమని కొందరు ఎన్ని అడ్డంకులు పెట్టినా, అన్నింటికీ ఏదో ఒక అమెండుమెంటు మార్గం చూపిస్తూనే వచ్చాడు పురోహితుడు. పురోహితుని సలహా ప్రకారం, అన్నీసాటించి, ముహూర్తాలు పెట్టుకున్నారు. గంగ రామచంద్రకు భార్య అయింది. ప్రతి కన్నెపిల్లా ఎదురుచూసే తొలిరేయి కొందరికి కమ్మని కలలపంట అయితే, మరికొందరికి మరుపురాని ఆరని మంట అవుతుంది. ఆ రాత్రి సంభాషణ తలుచుకుంటే ఒళ్ళుమండిపోతుంది. నరాలు ఉడికిపోతాయ్. ''గంగా! ఎంత అందంగావున్నావో తెలుసా?'' నవ్వింది తను.

''ఎలా తెలుసు? ఎవరైనా చెప్పారా నీకు?''

''అవును'' అంది వోరచూపుతో అతన్ని పరికిస్తూ తను.

''ఎవరు చెప్పారు? ఒక ఆడది మరో ఆడదాన్ని అందగత్తెవని, ఛస్తే పొగడదు. నీకు బాయ్ ఫ్రెండ్స్ వున్నారా?'' అతని కంఠంలోని అమానుషం, కత్తిపోటులా గుండెల్ని కోసేసింది. అసహ్యంతో నరాలు పొంగాయి. ''అవును వున్నారు. వాళ్లే చెప్పారు నేను అందంగా వుంటానని'' అందా మనుకుంది. కానీ, మూరెళ్ల వైవాహిక జీవితం, ఒక్క రేయిలోనే తెగిపోకూడదని, తన్ని తాను సంభాళించుకుంది. లేని నవ్వు పెదాలమీదికి తెచ్చుకుంటూ, ''అద్దంలో నా ప్రతిబింబం, ప్రతినిత్యం చెబుతూనే వుంటుంది'' అంది. సమాధానంగా ఒక

త్వరలో

''మాయాజాలం

మతికట్టు''

వె టినవ్వు నవ్వాడు. గదిలో అడుగుపెట్టే ముందున్న పాలపొంగులాంటి కోరిక, క్షణంలో చల్లారిపోయింది తనకి. కానీ, అతనికి తన మీద వుండే హక్కును కాదనలేక, లొంగిపోయింది. ఆ రోజు మొదలు, ఆడవాళ్ళు ఎక్కువగా తిరగకూడదన, తిరిగి చెడిపోతారనీ, నలుగురి మధ్యా నవ్వకూడదనీ, తనకిష్టంలేని చోట పాడకూడదనీ, రోజుకో ఉపన్యాసం ఇచ్చేవాడు రామచంద్ర. ప్రతిరాత్రి కాశీమజిలీ కథల్లా, ఒక్కొక్క ఉపన్యాసమూ వింటూ, తనని తాను అర్పించుకుంటూ, నెలరోజులు గడిపింది. మధ్యలో రెండు మూడు సార్లు ఇంటికెళ్ళింది గంగ. ఆవలిస్తే పేగులు లెఖ్ఖపెడుతుంది వొదిన. "ఏమిటిలా అయిపోయావ్? సంగీతం తప్ప భోజనం పెట్టడం లేదేమిటి మీ ఆయన" అంటూ అడిగింది. వొదిన ముందు తేలిపోవడం ఇష్టంలేక, నవ్వి ఊరుకుంది తను.

ఆ రోజు ఇంటికెళ్ళేసరికి, కాలేజి ప్రిన్సిపాలు కమలాకరంగారొచ్చారు. అలా ఎటో పోతూపోతూ, తనుందేమో చూసి పోదామని. ఆతనికూడా, మరొకతనూ వున్నారు వొదిన అందరికీ కాఫీలిచ్చింది అతన్ని మాకందరికీ పరిచయం చేశారు. "మీరు చాలా బాగా పాడ్తారు. ఏదైనా కీర్తన పాడండి మీ పాట విని చాలా రోజు లయింది." అన్నారాకొత్తాయన.

"ఏది పాడను మాస్టారూ" అంటూ కమలాకరంగారిని అడిగింది తను.

"నీ ఇష్టం" అన్నారాయన.

"మీరు చెప్పండి"

"పరాన్ముఖ మేలనమ్మ...పాడు" అన్నారాయన.

"అదొద్దు.....రామనన్ను బ్రోవరాపాడు" అన్నాడు, రామచంద్ర. కాస్సేపు ఆలోచించి. మాస్టరుగారు చెప్పిందే పాడిందితను.

"చాలా బాగాపాడావు" అన్నారాయన. "కాలేజీకిరామ్మా మళ్ళీ" అంటూ కాస్సేపు కూర్చుని వెళ్ళిపోయారు.

కాస్సేపయ్యాక మేమూ వెళ్ళిపోయాం. దోవలో అంతా ముభావంగానే వున్నారాయన. రాత్రి భోజనాలయ్యాక మామూలుగా, ఉపన్యాసం మొదలెట్టారు. "నేను చెప్పింది పాడక, వాడుచెప్పింది పాడేవేం? నన్నుఇన్సల్టు చెయ్యాలనా" కటువుగా వుంది కంఠం. "అదేమిటండీ. చిన్నప్పటినుంచి నాకుపాఠాలు

చెప్పారాయన. అతను చనువుగా పాడమన్నది పాడితే తప్పా?" నాలోని రక్తం కోపంతో ఉడికి పోతూవుంటే తిరిగి ప్రశ్నించాను. "పాఠాలు చెప్పినంత మాత్రాన అంత చనువు రావాలా? ఎంత చనువేమిటి?" ఈసారి. నాకు ఒళ్ళు మండిపోయింది. "ఉండవలసినంత చనువుంది సరేనా?" అన్నాను "అయితే అతని తోటే సంసారం చెయ్యకపోయావా?" చెంప ఛెళ్ళుమంది పుట్టినప్పటినుంచీ ఎవ్వరిచేతా ఒక్కదెబ్బతినలేదు తను తల్లీ తండ్రీ లేని లోటు తెలీకుండా పువ్వుల్లో పెట్టి, పెంచారు అన్నావొదినా. ఈనాడు, చెంపదెబ్బ పడేసరికి, దుఃఖం పొంగు కొచ్చింది. అంతటిలో ఊరుకోకుండా, తను కలసిపాడిన ప్రతి వారితోటీ అక్రమ సంబంధాన్ని అంటగట్టి, నీచంగా మాట్లాడారు. ఆరోజు అతని ప్రవర్తనకి,

త్వరలో
'శాంతితీరం'
కొత్త సీరియల్

అక్కడినుంచి వెంటనే పారిపోవాలనిపించింది మెళ్ళోని మంగళసూత్రం తనని, గొడ్డులా కట్టేసినట్టనిపించింది. పశువులాంటి అతని ప్రవర్తనమీద, పరమరోతపుట్టింది. ఎంత ఏడ్చినా, ఎంత అసహ్యించుకున్నా, ఏమీచెయ్యలేని అశక్తురాలిలా తిరిగి అతనికి లొంగిపోయింది.

* * *

ఆ ఇంట్లో, అత్తగారికీ మామగారికీ అరక్షణం పడదు. తల్లికీ కొడుకుకీ, ఉప్పు నిప్పు తంతు. ఆస్తిపాస్తులు లేకపోయినా, కడుపునిండా తిండికూడా లేదు. పోనీ ఆదరణా, అభిమానం వున్నాయా అంటే, అదీ లేక అంతా అనుమానపు మయం. వావీ వరుసాలేకుండా, ప్రతీవారినీ అనుమానించడం వాళ్ళ కలవాటు.

క్యాలెండర్లో మరో పేజీ తిరిగింది. ప్రతీ ప్రోగ్రాముకీ రామచంద్ర ఒక్కడే వెళ్తున్నాడు "మీ ఆవిడ రావడంలేదేం?" అనో, "ఆవిడ చాలా బాగా పాడుతుంది అనో" ఎవరైనా అంటే చాలు, అతనికీ నాకు సంబంధం వున్నట్టే లెఖ్ఖ ఆయన దృష్టిలో. ఇంటికొచ్చి తప్పు ఒప్పుకోమని చావగొట్టేవారు. తనుమాత్రం ఆడపిల్లల మధ్య తిరిగితే తప్పులేదుట. "చెయ్యని పాపాన్ని ఛస్తే ఒప్పుకోను" అని తిరగబడితే, ఆ రోజు మరీ బాగా శుద్ధి జరిగేది. మనసుకి శాంతిలేదు. కడుపుకి మంచి భోజనం లేదు.

పైగా వాంతులు కూడా అవుతున్నాయేమో, ఆ దెబ్బలు మరి భరించలేక, ఆడపులిలా ఎదురు తిరిగింది తను. అందుకు "నువ్వు ఆడదానివేనా? మహమ్మారిలా తిరగబడుతున్నావ్. మగవాడేదో, లక్ష అంటాడు అంత మాత్రంచేత వీధికెక్కడమే" అంటూ బుగ్గలు నొక్కుకుంది అత్తగారు.

పుట్టినప్పటినుంచీ కన్నీరంటే ఏమిటో తెలీని తనకి, తాళికట్టించుకున్న నాటినుంచీ, కన్నీళ్ళే తోడయ్యాయి. పెళ్ళికాకముందు, గిరగిరా చుట్టూ తిరిగి, ప్రేమిస్తున్నామా, ఆరాధిస్తున్నాను అంటూ ఏవేవో తియ్యని కబుర్లు చెప్పిన ఈయన, పెళ్ళికాగానే, ఎందుకిలా మారిపోయారో, అర్థంకాక, సతమతమయిపోయింది తను. ఆ మాటే, తన స్నేహితురాలు ప్రమీలతో అంటే, 'కొందరు మగవాళ్ళంతేనే. అనుమానపు మనుష్యులు. భార్యగా లైసెన్సురాగానే, హక్కును వినియోగించుకుంటున్నామనుకుంటూ, చిత్రవధ చేస్తారు. చదువుని, సంస్కారాన్ని అంతా మరిచిపోయి, పెళ్ళామంటే వండిపెట్టే దాసిగా, పడకటింటి జోడుగా మాత్రమే, వాడుకుంటారు. ఆమె ఒక మనిషేననీ, ఆమెకి ఒక వ్యక్తిత్వం వుంటుందనీ అనుకోరు." అంది.

దాని మాటలు అక్షరాలా నిజమనిపించాయ్. మరికొన్ని రోజులకే. ఇక భరించలేక, పంజరం లోనుంచి బయట పడింది తను. కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని, ఇల్లుచేరిన తననిచూసి వెక్కి వెక్కి ఏడ్చింది ఒదిన. మంచి మందులు ఇప్పించాలని, డాక్టరు దగ్గిరికి తీసికెళ్ళింది. ఊడిపోయే ముక్కు పట్టుకుంటే ఆగుతుందా అని, అసలే ఊపిరిలేని తనలోంచి సగంఊపిరిని పంచుకోవడానికి ఇష్టపడనట్టు పుట్టబోయే, పసికందు పుట్టకుండానే అంతర్ధానమయింది. 'అబార్షన్ అయిందని తెలిసి' మండి పడ్డా

జలుబులు, ఫ్లూను గూర్చిన ముఖ్య విషయాలు మరియు ఈ వ్యాధులను ఎదుర్కొను విధములు

"అనాసిన్ ఎంతో సహాయంగా ఉంటుంది" అంటుంది నర్స్ ఏంజెలా ఫెర్నాండిస్.

జలుబులు, ఫ్లూ, నొప్పి బాధల నుంచి త్వరిత ఉపశమనం కల్పించుటకు బలీయమైనది అనాసిన్ అని నర్స్ ఏంజెలా ఫెర్నాండిస్ గుర్తించారు.

ఏటివలన జలుబులు ఫ్లూ వస్తాయి?

జలుబులు, ఫ్లూగల మనుష్యుల నుండి గాలిలో కొనిపోబడు విషపు నీటి (వైరస్) తుంపురుల వలన జలుబులు, ఫ్లూ వస్తాయి. మామూలుగా ఈ వైరస్‌లను ఎదిరించు శక్తి మీ శరీరమునకు ఉన్నది. అయితే, అతి ప్రయాస లేక పోషణ లోపము వలన మీ శరీరము బలహీనమై, రోగమును అడ్డుకొనే దాని శక్తి తగ్గి పోతుంది.

వాటి లక్షణాలు ఏమిటి?

తలభారము, తలనొప్పి, కారెడు ముక్కుతో జలుబు ఆరంభిస్తుంది. వణకుట, బాధ మరియు చెమట పోయుట, సాధారణంగా ఫ్లూతో వస్తాయి. దగ్గు, గొంతునొప్పి, ఒడలంతా నొప్పులు, ఆకలి లేమి మరియు అలుపు కూడ ఉండవచ్చును.

అది చిక్కులకు దారి తీయవచ్చునా?

వెంటనే నివారించకపోతే ఫ్లూ న్యుమోనియా మరియు శ్వాస మార్గము పై భాగములో రోగ సంక్రమణకు దారి తీయవచ్చును.

అనాసిన్ ఎలా సహాయ పడుతుంది?

అనాసిన్ జలుబులు మరియు ఫ్లూ బాధల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అనాసిన్ బలీయమైనది—అది ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థం కలిగియున్నది. అనాసిన్ లక్షలాది ప్రజలకు విశ్వసనీయమైనది. డాక్టర్లు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా అది మందుల మిశ్రమం. జలుబు, ఫ్లూల యొక్క హెచ్చరిక లక్షణాలు కనిపించగానే, అనాసిన్ కొంచెం నీళ్ళతో రోజులో నాలుగు సార్లు తీసుకోండి.

మీరు ఇంకా ఏమి చేయాలి?

- పానీయములు, కాచిన నీళ్ళు, నారింజ లేక నిమ్మ రసము ఎక్కువగా త్రాగండి.
- పుష్టికరమైన ఆహారాలను తినండి.
- తగినంత విశ్రాంతి తీసుకోండి.
- ఆంటిసెప్టిక్ ద్రవముతో లేక ఉప్పు నీళ్ళతో గొంతుకు పుక్కిలి పట్టండి.
- గదులను సక్రమమైన గాలికి తెరవగా ఉంచండి



భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి
జెఫ్రీ మేనర్స్ వారి అనాసిన్ విభాగం నుంచి

A 16-4/77 *Regd. T M

పగిలిపోయిన రికార్డు

రాయం. నేనే చేయించేసుకున్నానని. అతని పతిరూపం నాలో పెరగడం నాకిష్టంలేదనీ, అందుకే నేనూ, మావొదినా కలిసి ఈపని చేశామనీ ఏవేవో అన్నారు అన్నీ దిగమింగాను. ఏతల్లి మాత్రం గర్భశోకాన్ని కోరుకుంటుంది? గోరుచుట్టుమీద రోకటి పోటులా, నానాటికీ అతని దుర్భాషలు భరింపరానివిగా తయారయ్యాయి. ఆరోజు అతనంటున్న నానా మాటలూ వొదినవినడం జరిగింది. "గంగా... ఇటువంటిజీవితం ఎలాగడుపుతున్నావమ్మా అని వొదిన కన్నీరు పెట్టుకుంటూ పలకరించేసరికి గుండెల్లో దాగివున్న కన్నీళు ఉప్పెనలా పొంగుకొచ్చాయి. పసిపిల్లలా ఏడ్చింది తను, వొదిన ఒళ్ళో తలపెట్టుకుని. ఆ తరవాత కొన్నాళ్ళు ఆయన కనించలేదు. కొంచెం కొంచెం తేరుకుంది తను.

ఒకరోజున పోస్టులో 'డైవర్స్' కాగితాలొచ్చాయి. విడాకులకి సంతకం పెట్టమంటూ ఒక చిన్న ఉత్తరం కూడావుంది.

అది చూసిన వొదిన మండిపోయింది. "అటువంటి బుద్ధిహీనుడితో సంసారం చెయ్యడం తెలివితక్కువతనం అంది. మరేం ఫరవాలేదు. నీ కాళ్ళమీద నువ్వు నిలబడగలిగే తెలివితేటలు నీకున్నాయి. నిన్ను నిన్నుగా గౌరవించగలిగిన వాడికిచ్చి మళ్ళీ పెళ్ళి చేస్తాను. ఆడదంటే ఆడుకునే బొమ్మ కాదనీ, ఆమెకీ ఇష్టాయిష్టాలు, అభిరుచులూ వుంటాయని, బుద్ధి చెబుతాను. ఒక్క మగవాడేకాదు, ఆడదీ ఇష్టంలేని కాపురం చేస్తూ పడివుండే అవసరం నేటి మగువకి లేదని నిరూపిస్తాను. సంతకం పెట్టు" అంటూ కాగితాలమీద సంతకం పెట్టించింది. సంగీతానికి జరిగిన పెళ్ళి, పగిలిపోయిన రికార్డులా, తెగిపోయింది.

సుజాత రావడంతో, ఉలిక్కిపడి చూసింది, పరధ్యానంగా కూర్చున్న గంగ. చేతిలోని ఉత్తరం, ఫాను గాలికి ఎగిరిపోయింది వరండాలోకి. వానచినుకులకి అక్షరాలు చెరిగిపోయాయి, తెల్లకాగితం మాత్రం మిగిలిపోయింది. కొత్త రాతలు, రాసుకోవడానికన్నట్టు. గంగ మనసు తేలికపడింది. మబ్బులు, విడిపోయి నక్షత్రాలు మిణుకు మిణుకుమంటున్నాయి. ఆకాశం ఎంతో అందంగా కనిపించింది.